ఆలోచనల్లో నిజాయితీ, వాక్కులో ధైర్యం,
చేతుల్లో నిబద్ధత ఉన్న వారే మనకు అవసరం

- సరోజిని నాయుడు

REGD NO : APTEL 16144

జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 83 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : (27-02-2022) పేజీలు : 7

మీ కోసం.. దేనికైనా సిద్ధం..!

- దోపిడి చేసే చట్టాలను ఉల్లంఘించాల్సిందే
- మత్స్యకారుల ఉనికిని దెబ్బ తీసే జీఓ 217 ను చించేస్తున్నా
- తక్షణమే ఆ జీఓను ఉపసంహరించుకోవాలి.. లేనిపక్షంలో ఆందోళనలకు దిగుతాం
- అవసరమైతే జైలుకు వెళ్ళేందుకు సిద్ధం
- లేని సమస్యలు సృష్టించడంలో వైసీపీ వాళ్ళు సిద్ధహస్తులు
- పరిష్కరించండని వంగి వంగి దండాలు పెట్టాలా..? ఇదేమైనా రాచరికమా..?
- ప్రజలు అధికారం ఇచ్చింది మటన్ కొట్లు.. చికెన్ కొట్లు పెట్టుకోవడానికా..?
- మద్యం అమ్ముకొంటున్నారు కదా.. ఆ పక్కనే చీకుల కొట్లు కూడా పెట్టుకోండి
- సార్వత్రిక ఎన్నికలకు ఎలా సిద్ధం కావాలో.. మార్చి 14న ఆవిర్భావ దినోత్సవ సభలో మాట్లాడుకుందాం
- సరసాపురంలోని మత్స్యకార అభ్యున్నతి సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్

నరసాపురం, (జనస్వరం) : మత్స్యకారుల అభివృద్ధి, అధ్యున్నతి కోసం పార్టీ మత్స్యకార వికాస విభాగం ఆధ్వర్యంలో ఆదివారం పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో మత్స్యకార అభ్యున్నతి సభ నిర్వహించారు. ఈ సభలో జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ మాట్లాడుతూ చట్టాలను పాటించడం ఎంత అవసరమో... మనల్ని దోపిడి చేసి చట్టాలను ఉల్లంఘించడం అంతే అవసరమన్నారు. అందుకే మత్స్యకారుల పొట్ట కొట్టి జీఓ నెంబర్ 217 ప్రతులను చించివేస్తున్నానన్నారు. లక్షలాది మత్స్యకారుల ఉనికి, ఉపాధికి ప్రమాదంగా మారిన జీవో నెంటరీ 217ను వెంటనే ప్రభుత్వం ఉపసంహరిందుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మత్స్యకారులకు. అండగా రోడ్డు మీదకు వచ్చి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

వివరాలు... 4లో

మీకు, మీ కుటుంబ సభ్యులందరికీ
మహాశివరాత్రి
శుభాకాంక్షలు

ప్రమాదపు అంచుల్లో బొండగుడా పాఠశాల

- ప్రమాదపు అంచుల్లో తరగతులు ప్రమాదం పొంచి ఉన్న బొండగుడా పాఠశాల
- ప్రమాదంలో విద్యార్థుల విద్యాబోధన
- జనసేనపార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు, వర్కింగ్ కమిటీ సభ్యులు కొనెడి లక్ష్మణరావు, చినబాబు, సంతోష్ కుమార్ విద్యాశాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం

అరకు, (జనస్వరం) : అరకు నియోజకవర్గం అరకు వేలి మండలం బస్కీ పంచాయితీ బోం డాగూడ గ్రామంలో జనసేన పార్టీ నాయకులు పర్యటించారు. రోడ్డు పక్కనే ఉన్న పాఠశాల

వివరాలు 4 లో ...

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయాలి

జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత

మదనపల్లి, (జనస్వరం) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, సినిమాల మీద కాకుండా ప్రభుత్వ పరిపాలనపై దృష్టి సారిస్తే బాగుంటుందని జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి అనిత ప్రభుత్వంపై మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సినిమా మీద కక్ష సాధింపు చర్యలు చేస్తూ ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మంది సినిమాల మీద ఆధారపడి ఉంటారు. వారి జీవితాల మీద, వారి ఆర్థిక మూలాలు మీద దెబ్బ కొట్టడం బాధాకరంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు కల్పిస్తూ సినిమా రంగాన్ని ప్రోత్సహిస్తూ ఉంటే మన రాష్ట్ర ప్రభుత్వం అటు సినిమా వాళ్ళని, ఇటు అభిమానులను అందర్నీ

వివరాలు 4 లో ...

తెలుగు ఎందుకో వెనుకబడిపోయింది

అ ఆ ఇ ఈ ఉ ఊ
ఋ ౠ ఎ ఏ ఐ ఒ
ఓ ఔ అం అః

తెలుగు లిపి ప్రాచీన బ్రాహ్మీ లిపి నుంచి ఉద్భవించింది. అశోకుని మౌర్య సామ్రాజ్యానికి సామంత రాజులుగా ఉన్న శాతవాహనులు బ్రాహ్మీ లిపిని దక్షిణ భారతదేశానికి తీసు కొచ్చారు. దక్షిణ భారత భాషలన్నీ మూలద్రావిడ భాష నుండి ఉద్భవించినా వాటి లిపులు మాత్రం బ్రాహ్మీ నుంచే పుట్టాయి. మౌర్యుల బ్రాహ్మీలిపిని పోలిన అక్షరాలు గుంటూరు జిల్లాలోని భట్టిప్రోలు బౌద్ధ స్తూపంలోని శాసనాల్లో లభించాయి. ఈ భట్టిప్రోలు లిపి నుంచే దక్షిణ భారతదేశ లిపులన్నీ పరిణామం చెందాయి. చారిత్రకంగా ఆంధ్ర శాతవాహనులు, చాళుక్యులు, రాష్ట్ర కూటులు తెలుగు, కన్నడ దేశాలను కలిపి పాలించడం వల్ల తెలుగు, కన్నడ భాషల లిపి ఉమ్మడిగా పరిణామం చెందింది. క్రీ.శ. ఐదో శతాబ్దం నాటికి ఈ భట్టిప్రోలు లిపి నుంచి పాత తెలుగు లిపి ఆవిర్భవించిందని పరిశోధకుల అంచనా.

ప్రాచీన తెలుగు లిపిలో ఖ, ఘ, ఛ, ఝ, థ, ఠ మొదలైన మహాప్రాణ అక్షరాలు లేవనీ, ఈ శబ్దాలు ఇండో- ఆర్యన్ భాషల ప్రజలు మాత్రం విరివిగా వాడేవారనీ, ద్రావిడ భాషల ప్రజలు ఈ శబ్దాలను సాధారణ వ్యవహారిక భాషలో అసలు వాడేవారు కాదనీ శాస్త్రవేత్తల అభిప్రాయం. ఇప్పటికీ మన పల్లెల్లో ఈ మహాప్రాణ అక్షరాలను చాలామంది రోజువారీ పలుకుబడి భాషలో వాడకపోవడం మనం గమనించవచ్చు. నన్నయ కాలంలో సంస్కృత సాహిత్యం విరివిగా తెలుగులోకి అనువాదం అయినప్పుడు, ఈ సంస్కృత మహాప్రాణ శబ్దాలను తెలుగులో రాయడం కోసం ప్రత్యేకంగా తెలుగు లిపిలో అక్షరాలను రూపొందించారు. నన్నయ పదకొండో శతాబ్దంలో రచించిన మహాభారతం తెలుగులో ఆదికావ్యమనీ, నన్నయ ఆదికవి అని చెప్పబడుతున్నది. అంతకు ముందు సాహిత్యం అసలే లేకుండా, ఉన్నట్టుండి ఇంత అద్భుతమైన, పరిపక్వమైన కావ్యం రచించడం అసాధ్యం కాబట్టి, నన్నయకు ముందే మరింత తెలుగు సాహిత్యం ఉండ వచ్చని సాహిత్యకారుల అభిప్రాయం. పదహారో శతాబ్దం లో విజయనగర శ్రీకృష్ణదేవరాయల పాలనలో తెలుగు వైభవంగా వెలిగింది. ఎంతో సాహిత్యం సంస్కృతం నుంచి తెలుగు, కన్నడ భాషల్లోకి అనువాదం అయ్యింది. ఈ కాలంలో వివిధ సాహితీ ప్రక్రియల్లో వెల్లువలా సృష్టిం చబడ్డ ఎంతో సాహిత్యం సాహిత్యాభిమానుల, విద్యావం తుల అభిమానాన్ని చూరగొనగలిగినప్పటికీ, సంస్కృత భాష ప్రభావం కారణంగా చాలా మటుకు గ్రాంథిక భాష లో ఉండడం వల్ల ప్రజాబాహుళ్యంలో ఎక్కువగా ప్రచారం పొందలేక పోయాయి. పల్లె ప్రజలకు, నిరక్షరాస్యులకు కూడా సులభంగా అర్థం అయ్యే విధంగా వాడుక భాషలో సరళమైన రీతిలో వెలువడ్డ వేమన పద్యాలు, బ్రహ్మంగారి సాహిత్యమూ, అన్నమయ్య, కంచెర్ల గోపన్న రాసిన కీర్తన లు ఇప్పటికీ ప్రజల ఆదరణ చూరగొంటున్నాయి.

మండలం అంటే ప్రాంతం. ఒక ప్రాంతంలో ఎక్కువమంది మాట్లాడే భాషని మాండలిక భాష అంటారు. మాండలిక భాషలన్నీ ప్రధానభాషలోని వివిధ వ్యవహారికాలుభాష అంటారు. మాండలిక భాషలన్నీ ప్రధాన భాషలోని వివిధ వ్యవహారికాలు మాత్రమే, అన్ని మాండలికాలూ కలిపితేనే ప్రధాన భాష అవుతుంది. ప్రతి భాషకీ మాండలిక భేదాలున్నట్టుగానే, తెలుగుకీ ఉన్నాయి.

సాహిత్యపరంగా తెలుగుతల్లి అంటే తెలుగు ప్రజల అమ్మగా చిత్రీకరించబడిన, ప్రజామోదం పొందిన చిహ్నం. తెలుగుతల్లి చాలా అందంగా చిరునవ్వుతో తెలుగు మహిళలకు అద్దం పట్టేలా ఉంటుంది. తెలుగు నేల ఎల్లప్పుడు పచ్చదనంతో నిండి తెలుగు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలుగు తల్లి ఆశిస్తున్నట్లుగాతన ఎడమ చేతిలో కోతకొచ్చిన పంట ఉంటుంది. కుడి చేతిలో ఉన్న కలశం తెలుగు ప్రజల జీవితాలు మంచి మనసుతో నిండుగా కలకాలం వర్ధిల్లాలని, తెలుగు ప్రజలకు అవసరమైన వాటిని తెస్తున్నట్లుగా సూచిస్తుంది. ఈ దేవత తెలుగు వారి శైలిలో సాంప్రదాయ దుస్తులను ధరించి ఉంటుంది. ఈ తెలుగుతల్లిని ఆరాధించటం ద్వారా మానవాళికి అవసరమైన భాషా నైపుణ్యాలను అందిస్తుందని తెలుగు ప్రజలు భావిస్తారు. అందువలన తెలుగు ప్రజల జీవితాలలో తెలుగు తల్లికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్? రాష్ట్రం యొక్క అధికారిక గీతం మా తెలుగు తల్లి. ఈ గీత రచయిత శంకరంబాడి సుందరాచారి, 1942లో రచించారు.

2000 యేళ్ల నాటి చరిత్ర కలిగిన తెలుగు నేడు అధికార భాష అయినా అధికారికంగా తగ్గుముఖం పడుతుంది. భారత దేశంలోనే హిందీ తర్వాత తెలుగు ఎక్కువ మాట్లాడే భాషగా రెండవ స్థానంలో ఉంది. 2011 లెక్కల ప్రకారం 7.4 కోట్ల జనాభాతో తెలుగు మాట్లాడే మాతృ భాషగా మొదటి స్థానంలో ఉండేది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషగా తెలుగు 15వ స్థానంలో ఉంది. ప్రపంచ భాష గణాంకాల ప్రకారం 2020కి 9.3 కోట్ల మందికి మాతృభాషగా ఉంది మన తెలుగు. అతి ప్రాచీన భాషలలో సంస్కృతము, తమిళముల తో పాటు తెలుగు కూడా ప్రాచీన భాషగా 2008 అక్టోబర్ 31న భారత ప్రభుత్వం గుర్తించి తెలుగు ప్రాచీన చరిత్ర విలువ తెలిపింది. ఇద్దరు అన్నదమ్ములు లాంటి రెండు తెలుగు రాష్ట్రాలకు తెలుగు అమ్మ వంటిదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. నేడు తెలుగు నీరసించి పోతున్న తరుణంలో మనందరం తెలుగు విలువ చాటడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. దీనిలో ప్రధాన ప్రభుత్వం ప్రధాన పాత్ర వహించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అమ్మ నాన్నల ప్రేమ పేగు బంధం నుంచి మమ్మీ డాడీ అనే ఆంగ్ల అక్షరాల్లోకి, అత్తమామల ఆప్యాయత పిలుపుల నుంచి ఆంటీ అంకుల్ అనే కొత్త పదాల పద్ధతుల్లో ప్రాధాన్యత పెంచి ఆప్యాయత అనురాగాలు దూరమవుతున్న తెలుగు వాడా అమ్మలాంటి కమ్మనైన తెలుగుని దరికి చేర్చి హక్కును చేర్చు.

కానీ చాలా సందర్భాల్లో తెలుగు భాష, తెలుగు లిపిని వాడకం తగ్గిస్తున్నారు అది మన సొంత రాష్ట్రం లోనే చూసి చాలా బాధనిపించింది. తెలుగు రాష్ట్రంలో ఉండి తెలుగుని వాడకుండా చిన్న చూపు చూస్తున్నారు. తెలుగు ఒక భాషలానే కాకుండా అది మన సంస్కృతి, జీవన విధానం అని సాంప్రదాయమని తెలియజెప్పే వాళ్లు తెలుసుకునే వాళ్ళు ఎవరూ లేరు. ఇక విద్యా వ్యవస్థలో తల్లిదండ్రుల వరకు వచ్చేసరికి ఈ రోజుల్లో ఇంగ్లీష్ మీడియం ఒక ఫ్యాషన్‌గా తయారయ్యి ఒకరిని చూసి ఇంకొకరు ఇంగ్లీష్ మీడియం అనే ఫ్యాషన్లో పడి తెలుగుని చాలా కిందకు తొక్కేస్తున్నారు. విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తెలుగును ఒక భాష లానే చూస్తున్నారు. తెలుగు గౌరవాన్ని తగ్గటానికి ముఖ్య కారణంగా నిలుస్తున్నారు. ఈ తరం వాళ్లలో చూసుకుంటే 60 శాతానికి పైన తెలుగు మాట్లాడతారు కానీ చదవడం రాయడం ఎవరికి రాదు. ఇది నాకు చాలా బాధ అనిపిస్తోంది. తెలుగు ఇంత దిగజారి పోవడానికి గల కారణం ప్రస్తుత ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులు. కొన్ని విద్యా సంస్థల లో తెలుగు బోధన చేయకపోవడమే కాకుండా తెలుగు భాష మాట్లాడటం కూడా ఒక పెద్ద తప్పుగా చేసి. తెలుగు మాట్లాడే విద్యార్థులకు తెలుగు జరిమానా విధించడం వంటివి చేసి విద్యార్థులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అటువంటి విద్యాసంస్థలకి తోడుగా, అండగా నిలుస్తున్నారు. ఇటువంటివి ఎక్కువగా కొన్ని క్రిస్టియన్ మిషనరీ విద్యాసంస్థలు చేస్తున్నాయి.

దేశభాషలందు తెలుగు లెస్స శ్రీ కృష్ణ దేవరాయలు.. మన తెలుగుని ఆ రోజుల్లో కొనియడితే ఈరోజు స్వరాష్ట్రంలోనే తెలుగుని దిగజారుస్తున్నారు. ఇదే విధానం

ఎడిటోరియల్

మన తెలుగు రాష్ట్రాల్లో జరుగుతూ పోతే కొన్ని సంవత్సరాల తర్వాత తెలుగు ఉండేదంట తెలుగు మాట్లాడే తర్వాత తెలుగు ఉండేదంట తెలుగు మాట్లాడే వారు అంట, అని ఇతర భాషల్లో చదువుకోవాల్సి వచ్చిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకుని చాలామంది పండితులు, కవులు, విద్యావేత్తలు తెలుగు కోసం పలుకార్యక్రమాలు చేపట్టిన, కొన్ని సంస్థలు నెల కొల్పిన వాటికి ఆధారం లేకుండా, ఉపయోగించుకునే వాళ్లు చాలా తక్కువగా ఉంటున్నారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పులు రావాలి, అదేవిధంగా తెలుగు ఒక భాష కాదు మన సంస్కృతి మన జీవన విధానం మన సాంప్రదాయం అన్ని విలువలు గుర్తుచేసే విధంగా అందరికీ తెలియ చెప్పాలి. ఎందరో మహానుభావులు రాసిన తెలుగు పుస్తకాలు, నవలలు, కథలు మరియు ముఖ్యమైన కొంతమంది మహానుభావుల జీవిత చరిత్రలు వీటన్నిటిని విద్యావ్యవస్థలో తీసుకురావాలి.

రాష్ట్ర ప్రభుత్వం కూడా తగు నియమాలు నిబంధనలు విద్యా వ్యవస్థలో మార్పులు చేసి తెలుగుని మెరుగైన స్థాయిలోకి తీసుకుని వెళ్లడానికి కృషి చేయాలి అంతేకానీ విద్యావ్యవస్థలో పూర్తి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి తెలుగుని చంపేందుకు ప్రయత్నించకూడదు. తెలుగు రాష్ట్రంలోనే ఉంటూ అమ్మలాంటి తెలుగుని రూపుమాపాలని చాలామంది చేస్తున్నా ప్రయత్నాలు మట్టిలో కలిసి వాళ్లు కూడా తెలుగుతల్లి ఆగ్రహానికి గురవుతారనడంలో సందేహం లేదు. అంతే కాకుండా తెలుగు విలువ తెలిసేలా సామాజిక మాధ్యమాలలో కూడా తెలుగు కోసం తెలుగు గొప్పదనం కోసం కొన్ని కార్యక్రమాలు చేపట్టి ఈ తరం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆసక్తి కలిగించేలా స్ఫూర్తి కలిగించే విధంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం చాలా ఉంది. ప్రస్తుతం తెలుగుపై జరుగుతున్న నిరాదరణను స్వస్తి పలికి అమ్మ తెలుగు తల్లి కీర్తి వెలుగు అని చెప్పి ఆదరణ ఇవ్వడం ప్రతి ఒక్క ఆంధ్రుడి యొక్క బాధ్యత అని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కొన్ని సూచనలు తెలియజేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పూర్తి ఆంగ్ల మాధ్యమం సరికాదని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో విద్యా సంస్థలు నడపాలని హెచ్చరించడంతో పాటు విద్యాసంస్థల్లో ఎటువంటి మార్పులు, చేర్పులు రావాలో తెలియజెప్పారు. నైపుణ్య అభివృద్ధి అదేవిధంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి ముందుకు నడిపించే విధంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం 30 సంవత్సరాల తరువాత మార్పులు చేసిన నూతన విద్యావిధానం 2020 (NEP-20)లో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలు సలహాలు తీసుకొని NEP-20 విద్యా విధానంలో అమలులోకి వస్తాయని తెలపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సొంత మాతృ భాషల్ని దృష్టిలో పెట్టుకొని ప్రాధాన్యత కల్పించి 5 లేదా 8 వ తరగతి వరకు మాతృ భాషల్లో బోధన పద్దతి నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా అమెరికా, ఆస్ట్రేలియా వంటి పెద్ద పెద్ద దేశాల్లో కూడా తెలుగు మంచి ప్రాధాన్యత సంపాదించుకుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం తమ విద్యావిధానంలో తెలుగు కూడా ప్రవేశపెట్టింది. తెలుగుని బతికించుకునే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుకుంటూ

By
ప్రశాంత్ పోలకి (జవాన్)
ట్విట్టర్ ఐడి : @Prasanthpolaki

వీఆర్ఏల దీక్షకు జనసేన మద్దతు

Triple Camera

ముదినేపల్లి, (జనస్వరం) : కృష్ణా జిల్లా ముదినేపల్లి మండలం ఎమ్మార్వో వారి కార్యాలయంలో రిలే దీక్ష చేస్తున్న వీఆర్ఏలకు మద్దతుగా ముదినేపల్లి మండల జనసేనపార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 రోజులు నుండి రిలే దీక్ష చేస్తున్న వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ వ్యవస్థలో కీలక పాత్ర పోషించేది వీఆర్ఏలని, అలాగే ముఖ్యమంత్రి పాదయాత్రలో వీఆర్ఏలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఈ విషయం గురించి జిల్లా అధ్యక్షులు బంద్రెడ్డి రామకృష్ణా ద్వారా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దగ్గరకి తీసుకువెళ్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముదినేపల్లి మండల అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వర రావు, జిల్లా సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ, వీఆర్ఏల కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు పి.వి రాఘవేంద్రరావు, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు మోటేపల్లి హనుమా, పోకల కృష్ణా, తనుకుల రవితేజ, మండల నాయకులు - వడ్లని ఆంజనేయులు, అంబుల భరత్, మల్లంపల్లి వీరబాబు, భూపాల నాని, ఎర్రంశెట్టి శివప్రసాద్, వాలిశెట్టి బాబీ, సీతాళం చంద్ర కుమార్, సీతాళం ఫణి, షణ్ముక్, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయానికి 9 గంటల నాణ్యమైన కరెంటు ఇవ్వాల్సిందే

అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి

అనంతపురం, (జనస్వరం) : ఎన్నికలకు ముందు పాదయాత్రలో తాను అధికారంలోకి వస్తే వ్యవసాయానికి పగటిపూట నిరంతరాయంగా తొమ్మిది గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తానని రైతాంగానికి హామీ ఇచ్చిన సీఎం వైఎస్ జగన్ నేడు విద్యుత్ కోతలతో మాట తప్పి కోతల సీఎంగా నిలిచారు. అనంతపురం జిల్లాలో కరెంటు కోతలతో రైతులు అల్లాడిపోతున్నారు. ఒకపక్క లోవోల్టేజీ సమస్య మరోపక్క పగలు కేవలం 5 గంటలు, రాత్రి పూట 4 గంటలు కరెంటు సరఫరా చేస్తున్నా అది కూడా నాణ్యమైన కరెంటు సక్రమంగా ఇవ్వకుండా కోతలు విధిస్తున్నారు. జిల్లాలో మొత్తం మూడు లక్షలకు పైగా వ్యవసాయ కనెక్షన్లు ఉండగా వీటికి 773 ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం పగటిపూట 9 గంటల నిరంతరం సరఫరా చేస్తున్నామని ప్రకటిస్తున్నా, అది అమలుకు నోచుకోవడం లేదు. అధిక వర్షాలు కురిసి భూగర్భజలాలు పెరిగాయి. ఎండిన బోర్లు బావుల్లో నీరు చేరడంతో రైతులు పంటలు సాగు చేశారు. అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు సమృద్ధిగా నీరు ఉన్నా విద్యుత్ సమస్య కారణంగా పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందారు. అనధికార కోతలతో విద్యుత్ సరఫరా ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితుల్లో రైతులు ఉన్నారన్నారు. వోల్టేజ్ కారణంగా పలు మండలాల్లో మోటార్లు కాలిపోతున్నాయి. వీటిని మరమత్తు చేయడానికి రైతులకు వేలల్లో ఖర్చు పెడుతున్నారు. మరోవైపు పంటలు ఎండిపోతున్నాయి. ఇప్పటికే కోతకొచ్చిన వేరుశనగ పంట, ఇతరత పంటలు అనధికార కోతల వల్ల దిగుబడి తగ్గుతుందని రైతులు భయపడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో 9గంటల నాణ్యమైన కరెంటు కోతలు లేకుండా ఇవ్వాలని పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని జయరాం రెడ్డి అన్నారు.

సూళ్లూరుపేట జనసేన పార్టీలోకి చేరికలు

సూళ్లూరుపేట, (జనస్వరం) : నియోజకవర్గంలోని దొరవారి సత్రం మండలం బూదూరు గ్రామంలో 30 మంది యువకులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జి ఉయ్యాల ప్రవీణ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చి పార్టీ చేరినట్లు తెలియ జేశారు. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్న బూదూరు గ్రామ జనసైని కులు అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో అవల రమణ, శ్రీ హరికోట జగదీష్, తిపాలపుడి రమణ, జనసైనికులు పాల్గొన్నారు.

కొళాయి మరమ్మతులు చేపట్టాలి

ఖాళీ బిందెలతో గిరిజనులు నిరసన

అరకు, (జనస్వరం) : అరకు వేలి మండలం చోంపి పంచాయతీ పరిధిలోని మర్రి వలస గ్రామంలో కొళాయి మరమ్మతులు చేపట్టి గిరిజనులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని సోమవారం ఉదయం జనసేన పార్టీ నాయకులు సాయి బాబా, దురియా, అల్లంగి, రామకృష్ణ, పొద్దు, అర్జున్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశమై అనంతరం గ్రామాల్లో కొళాయి మరమ్మతు ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని ప్రభుత్వానికి తెలిసేలా ఖాళీ బిందెలతో గిరిజనులు నినాదాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు సాయి బాబా, రామకృష్ణ, అర్జున్ తదితరులు మాట్లాడుతూ మర్రివలస గ్రామంలో నెల కొన్న కొలాయి మరమ్మతులు చేపట్టి మంచినీరు సౌకర్యం కల్పించాలని జనసేనపార్టీ తరఫున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

"జనంలోకి - జనసేన"

పొదిలి, (జనస్వరం) : ప్రకాశం జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, మార్కాపురం నియో జకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశినాథ్ ఆదేశాల మేరకు జనంలోకి – జనసేన కార్యక్రమంలో భాగంగా పొదిలి మండలం జఫ్ఫాలపురం గ్రామంలో పర్యటన భాగంగా అక్కడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్క డ నీటి సమస్య వలన అక్కడి ప్రజలు అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా అక్కడి వుండే పిల్లలకు కనీసం ప్రైమరీ పాఠ శాల లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ సమస్య మీద జనసేన పార్టీ మరింత ముందుకు తీసుకెళ్లి పోరాడుతామన్నారు. జనసేన పార్టీ నాయకులు హల్చల్ జహీర్, నాగార్జున, అర్జున్ యాదవ్, సాయి,సూరి, బాజి, జనసైనికులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం జనసేన ఆత్మీయ సమావేశం

కళ్యాణదుర్గం, (జనస్వరం) : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో నియోజకవర్గ క్రియాశీల సభ్యత్వానికి సంబంధించి పూర్తి వివరాలు, పార్టీ బలోపేతం గురించి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర దిశానిర్దేశం చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రతి ఒక్క జనసేనపార్టీ కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసే విధంగా ప్రణాళికలు వివరించారు. అనుకోని సంఘటనలు వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే హాస్పిటల్ బిల్లు 50 వేల వరకు, దురదృష్టవశాత్తు మరణించిన ఎడల 5 లక్షలు ప్రమాద బీమా కుటుంబ సభ్యులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, మండల అధ్యక్షులు మొహిద్దిన్, ఆంజనేయులు, ఈరన్న, కృష్ణ, రమేష్, రాజు, వంశీ, జాకీర్, జనసేన వీర మహిళా షేక్ తార, ఎర్రి స్వామి, రామలింగ, శ్రీనివాసులు, నరసింహ, వెంకటేష్, మహేష్, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల భవనం

అరకు, (జనస్వరం) : విశాఖపట్నం జిల్లా అరకు వేలి మండలం మారుమూల ఇరగాయి పంచాయితీ ఇరగాయి గ్రామంలో మాదల శ్రీరాములు, అల్లంగి రామకృష్ణ, బిమిడి మత్యరాజు ఇరగాయి గ్రామ పంచాయితీలో పర్యటించారు. ఆ గ్రామస్తులతో సమావేశమైన అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి పాఠశాల భవనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులు పాఠశాలలో కూర్చుని చదువుకోవడానికి సరైన స్థలం కూడలేదని వర్షాకాలంలో అయితే పూర్తిగా సెలవు ప్రకటించవలిసిందేనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తెలిపారు. పంచాయితీలోనే పాఠశాల భవనం ఇలా ఉందంటే మారుమూల గ్రామాల్లో పాఠశాల భవనాలు ఎలా ఉన్నాయో ఈ పాఠశాల చూస్తే తెలుస్తుందన్నారు. పిల్లలను బడికి పంపాలంటేనే భయమేస్తోందని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సందర్బంగా మాదాల శ్రీరాములు మాట్లాడుతూ ఇరగాయి గ్రామంలో ఎప్పుడో నిర్మించిన పాఠశాల భవనం ఇప్పుడు పడిపోయే ప్రమాదంలో ఉంది. పిల్లల తల్లిదండ్రులు భయపడుతున్నారు. పాఠశాల భవనం పడితే పిల్లల పరిస్థితి ఎవరికి చెప్పాలంటు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి నాడు నేడు కింద పాఠశాల భవనం మంజూరు చేయాలని జనసేనపార్టీ తరుపున పిల్లలు, తల్లిదండ్రులుతో కలిసి డిమాండ్ చేశారు. గ్రామస్తులు సుకురు అప్పలరాజు, మధు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నారీస్వరం

జనసైన్యానికి భరోసా..

క్రియాశీలక సభ్యత్వం

రేపటి తరాల భవిష్యత్తు కాంక్షించి, సమ సమాజ శ్రేయస్సుకు బాటలు వేస్తూ ఒక నిర్దిష్ట లక్ష్యంతో, ఆశయాల బాటలో సిద్ధాంతాల సాయంతో సామాన్యులు సైతం రాజకీయం చేసేలా యువత కలలు సాకారం అయ్యే లా జనసేనాని పూరించిన శంఖం "జనసేన పార్టీ".

జనం కోసం మేమున్నాం అనే ధైర్యం నింపుతూ ఎన్నో ప్రజా సమస్యలపై గళమెత్తి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జనసేనాని పవన్ కళ్యాణ్ అడుగుల్లో నడుస్తూ ఆశయాల ప్రయాణాన్ని సాగిస్తున్న తన సైన్యం ఎలాంటి అపత్కాలంలో ఇబ్బందులు పడకూడదని, ఎంతో నిబద్ధత తో పార్టీ భావజాల వ్యాప్తికి, పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీ కొరకు అనుక్షణం శ్రమించే తమ పార్టీ కార్యకర్తలను కుటుంబంగా భావించి వారి యోగ క్షేమాలు కాంక్షించి జనసేనాని చేపట్టిన మహా సంకల్పం "క్రియా శీలక సభ్యత్వం".

రాజకీయమనే యుద్ధంలో సిద్ధాంతాల ఆయుధాలతో మూసపోసిన వారసత్వ రాజకీయ యవనికపై మార్పు కొరకు కంకణం కట్టుకున్న ఆయుధం పట్టని యోధుడు జనసేనాని పవన్ కళ్యాణ్. ఎక్కడో సంఘటన జరిగితే చలించి పోయి తన వంతు సాయం అందించటంలో ఎప్పుడూ అగ్రజుడే. అంతటి ఉదారత్తమైన హృదయం కల ఆయన ఒక పార్టీ అధినేతగా తన వెంట నడిచే వారి క్షేమం కోసం, వారి సంక్షేమం కోసం కోటి రూపాయల నిధితో క్రియాశీలక సభ్యత్వం ద్వారా ఆపదలో అనూహ్యమైన ఆర్ధిక సహాయం అందేలా ఆలోచించి సంకల్పించారు. స్థిరమైన ఆలోచన సంకల్పమై ఎన్నో కుటుంబాలకు ఆపదలో బాసటగా నిలిచింది. నిస్సహాయులకు ఆసరా అయింది, దైన్యంలో భరోసా నింపింది.

దేశవ్యాప్తంగా ఏ రాజకీయ పార్టీ చేయని పని జనసేన పార్టీ ద్వారా చేసి చూపిస్తున్నారు. నిరంతరం పార్టీ కొరకు శ్రమించే కార్యకర్తలకు 5 లక్షల భీమా సౌకర్యం అందించేలా ఈ కార్యక్రమం రూపొందించారు.

సభ్యత్వం తీసుకొనే వారు నామమాత్రంగా కొద్దిపాటి రుసుమును వారి వ్యక్తిగత బాధ్యతగా భావించి రూ.500 చెల్లిస్తే చాలు ఏడాది పాటు ధీమాగా ఉండొచ్చు. ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.5 లక్షల భీమా కుటుంబ సభ్యులకు అందించి ఆదుకుంటారు ఏదైనా ప్రమాదం జరిగితే రూ.50000 ప్రమాద భీమాతో పాటు ప్రపంచంలో ఎక్కడైనా వైద్య సేవలు అందుకునే వెసులుబాటుతో పాటు ఆరోగ్య భీమా అందిస్తారు. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయించుకుంటే క్రియాశీలక సభ్యత్వంతో పాటు భీమా కొనసాగింపు ఉంటుంది. ఈ సభ్యత్వానికి సంబంధించిన కార్యక్రమాలు పర్యవేక్షణ కొరకు, తగిన సమాచారం అందించి, సత్వర సహాయం అందించేలా పార్టీ కేంద్ర కార్యాలయంలో ఒక డెస్క్ని ఏర్పాటు చేశారు.

పార్టీ బలోపేతానికి ప్రాణాలు పణంగా పెట్టి కృషి చేసే కార్యకర్తలకు ఆకస్మిక మరణం జరిగినా, ఏదైనా ప్రమాదం జరిగినా వారి కుటుంబానికి ఇన్స్యూరెన్స్ అందించి భరోసా కల్పిస్తుంది ఈ 'క్రియాశీలక సభ్యత్వం'. ఇప్పటి వరకూ ఈ ప్రమాద భీమా 67 మంది జనసైనికులకి అండగా నిలిచింది. రూ.5 లక్షలు చొప్పున 26 మందికి అండగా నిలిచింది.

క్రియాశీలక సభ్యత్వ నమోదు కొరకు

1. ఫోటో
2. ఫోన్ నంబర్
3. ఆధార్ కార్డ్
4. నామిని ఆధార్ కార్డ్, ఫోన్ నెంబర్
5. రూ.500 సభ్యత్వ రుసుము

జనసైనికులు, వీరమహిళలు మన క్షేమం కాంక్షించే జనసేనాని ఆలోచనను అందుకొని ఆ దిశగా అడుగులు వేయాలని
ప్రియమైన జన సైన్యం కోసం
"క్రియాశీలక సభ్యత్వం".

– టీం నారీస్వరం

మీ కోసం.. దేనికైనా సిద్ధం..!

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలు తీరుస్తారని ప్రజలు అధికారం ఇస్తే... వైసీపీ ప్రభుర్వం మాత్రం ఆ అధికారాన్ని సమస్యలు సృష్టించడానికి, మటన్ కొట్లు, చికన్ కొట్లు, చేపల కొట్లు పెట్టుకోవడానికి ఉపయోగిస్తుందని వ్యాఖ్యానించారు. మటన్ కొట్లు, చేపల కొట్లుతో ప్రభుత్వానికి ఏం పని ప్రశ్నిస్తూ – మద్యం ఎలాగూ అమ్ముతున్నారు కదా ఆ బ్రాందీ షాపుల పక్కన చీకుల కొట్లు పెట్టుకోమని హేళన చేశారు.

నరసాపురంలో నిర్వహించిన ఈ సభకు భారీ సంఖ్యలో మత్చకారులు, జనసేన నాయకులు, జన సైనికులు హాజరయ్యారు. పార్టీ పీఏసీ ఛైర్మన్ వాదెండ్ల మనోహర్, పార్టీ పీఏసీ సభ్యులు నాగబాబు, పొలిట్ బ్యూరో సభ్యులు అర్హం ఖాన్ పాల్గొన్నారు. మర్స్యకార వికాస విభాగం చైర్మన్ బొమ్మిడి నాయకర్ నేతృత్వంలో సభ జరిగింది. ఈ సభలో పార్టీ పీఏసీ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్భులు, అధికార ప్రతినిధులు, నియోజకవర్గాల ఇంచార్జులు, మత్స్యకార విజాస విభాగం సభ్యులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 70 నుంచి 80 లక్షల మంది మత్స్యకారులు ఉన్నారు. మన రాష్ట్రంలో 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. తీరం వెంబడి దాదాపు 555 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి... వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంటర్ 217తో ఇన్ ల్యాండ్ ఫిషింగ్ చేసే సుమారు 4.5 లక్ష మంది మత్పకారుల ఉనికి, ఉపాధి ప్రమాదంలో పడనుంది. చెరువులు ఆన్లైన్ ద్వారా వేలం నిర్వహిస్తే 2500 మత్స్యకార సంఘాలు నిర్వీర్యం అవుతాయి. ఈ రోజు జనసేన పార్టీకి 10 మంది ఎమ్మెల్యేలు ఉండి ఉంటి ప్రభుత్వం 217 లాంటి దోపిడి జీవో ఇచ్చే దైర్యం చేసేది కాదు. అక్కడే చించేసేవాళ్లు. మత్స్యకారుల కోసం జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నాను.

ప్రజలకు నష్టం కలిగితే ఉల్లంఘించాలి.

మన సమాజం కులాల సమాహారం. అన్ని కులాలకు సమాన ఆర్టిక పరిస్థితులు ఉండవు. రెక్కాడితే గానీ డొక్కాడని కులాలు ఉన్నాయి. ఒక చట్టాన్ని తీసుకొచ్చినప్పుడు ప్రభుత్వం అన్ని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. భయపడటానికి, వంగివంగి దండాలు పెట్టడానికి నేను రాజకీయాల్లోకి రాలేదు. ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాల వల్ల ప్రజలకు నష్టం జరిగితే దానిని ఉల్లంఘించడానికి సిద్ధంగా ఉంటాను. నీలో సాహసం ఉంటే దేశంలో అంధకారం ఉంటుందా? అని ఒక మహాకవి అన్నారు. అలాంటి సాహస వీరులు మత్స్యకారులు, చేతిలో ఒక వలను పట్టుకొని నడి సముద్రంలోకి పోతారు. అలా వెళ్లాలంటే ఎంతో సాహసం కావాలి. మీ సాహసాన్నే స్ఫూర్తిగా తీసుకొని గంగమ్మ తల్లి ఆశీస్సులతో ఆ రోజు కపాసుకుద్దిలో పోరాట యాత్ర ప్రారంభించాను. పోరాట యాత్ర సమయంలో మత్స్యకారుల కష్టాలు స్వయంగా తెలుసుకున్నాను. తీర ప్రాంత గ్రామాల్లో కనీస మౌలిక వసతులు లేవు. మత్స్యకారులు ఆర్థికంగా చితికిపోతున్నారు. ఇవన్నీ కాక ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త చట్టాల వల్ల వారి ఉనికి, ఉపాధి ప్రమాదంలో పడింది. మత్స్యకార కుటుంబాల్లో అర్థిక ప్రగతి ఎందుకు లేదు? ఇప్పటికీ దేహీ అనే పరిస్థితి ఎందుకు దాపురించింది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొనే జనసేన పార్టీ వారికి అండగా నిలబడింది.

పైలెట్ ప్రాజెక్ట్ అంటారు రాష్ట్రమంతా వర్తింపటేస్తారు

లేని సమస్యను సృష్టించడంలో వైసీపీ నాయకులు ఉద్దండులు. సమస్యను వాళ్లే సృష్టించి. పరిష్కారం కోసం మనల్ని రోడ్ల మీదకు తీసుకొస్తారు. ఇప్పటివరకు సహకార సంఘాల ద్వారా మత్స్యకారులు ఇన్ ల్యాండ్ ఫిషింగ్ చేసుకొని పొట్టపోసుకునేవారు. కొంత ఆదాయం పంచాయతీలకు పన్ను కట్టేవారు. ఇప్పుడు ప్రభుత్వం దానికి అన్లైన్ చేయడం మత్స్యకారులు కానీవారికి కూడా అవకాశం కల్పించడం చూస్తుంటే పంచాయతీల ఆదాయం ముసుగులో బడా ఆసాములకు చెరువులను కట్టబెట్టాలని ప్రభుత్వం చూస్తోంది. దీంతో పేద మత్స్యకారులు అన్యాయం అయిపోతారు. ఆన్లైన్లో వేలం పాడుకొని, 25 శాతం కట్టాలంటే మత్స్యకారులు ఎక్కడ నుంచి అంత సొమ్ము తీసుకొస్తారు. 100 హెక్టార్లు దాటిన ఏ చెరువువైనా వేలం వేస్తామని చెటుతున్న ప్రభుత్వం... పైలెట్ ప్రాజెక్టుగా నెల్లూరులో ప్రారంబించింది. రేపు రాష్ట్రం మొత్తం అమలు చేస్తారు. దీనిని ఇప్పుడే ఆపకపోతీ పేద మత్స్యకారుల పొట్ట కొట్టిన వాళ్లమవుతాం. మీకు జరుగుతున్న అన్యాయంపై మీరు తిరగబడితే... మీకు అండగా నేను నిలబడతాను. దెబ్బలు కాయాల్సిన పరిస్థితే వస్తే మొదటి దెబ్బ నేను తింటాను.

మూడేళ్లలో మీరిచ్చింది కేవలం 64 మందికే

సముద్రంలో వేటకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన మర్స్యకార కుటుంబాలకు రూ. 10 లక్షలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతుంది. ఇప్పటి వరకు మీరు ఇచ్చింది కేవలం 64 మందికి, అది కూడా రూ. 5 లక్షల చొప్పున. మిగిలిన పరిహారం కోసం అడిగితే కేంద్రం ఇవ్వలేదంటూ సాకులు చెబుతున్నారు. ప్రతి ఏటా వేటకు వెళ్లి దాదాపు 140 మంది చనిపోతున్నారని గణాంకాలు చెబుతుంటే మీరు మాత్రం నిబంధనలు పేరిట వేధింపులకు గురిచేస్తున్నారు. మేము ఈ రోజు అధికారంలో లేకపోయినా మా జనసైనికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.5 లక్షలు ఇచ్చేలా బీమా తీసుకొద్చాం. ఇప్పటి వరకు దాదాపు 45 మందికి చెక్కులు అందించాం. అధికారంలో లేని మేమే అంతా చేస్తే అధికార పీఠంలో కూర్చున్న మీరెంత చేయాలి?

ఏటా 25వేల మంది వలస పోతున్నారు.

మత్స్యకార గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం నుంచి సహకారం లేక ఏటా 25 వేల మంది మత్స్యకారులు పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారు. వారి కష్టాలు చూస్తుంటే కడుపు తరుక్కుపోతుంది. తుపాన్లు వచ్చి సముద్రంలో ఇరుక్కుపోయి పక్క దేశాలకు పోతుంటే వాళ్లను టిర్రరిస్టులుగా జైల్లో పెడుతున్నారు. కరోనా సమయంలో చెన్నైలో మన రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు చిక్కుకుపోతే అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి తీసుకొచ్చాం. మత్స్యకారులు ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.70 వేలు అదనంగా ఇచ్చేవారు. దీనికి కారణం తుపాన్లకు తట్టుకొని నిలబడేలా ఇళ్లు నిర్మించుకోవాలని... ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం ఆ రూ.70 వేలుకు కోత పెట్టి అందరితో పాటు సమానంగా ఇస్తుంది. ప్రకృతి విపత్తుల సమయంలో పడవలు కొట్టుకుపోవడం, వలలు కోల్పోవడం వంటివి జరిగినప్పుడు పరిహారం అందడం లేదు. గతంలో బోట్లకు ఇన్సురెన్స్ ఉండేది. ఇప్పుడు అదీ లేదు. కొంత మంది అక్రమంగా ఇన్సురెన్సులు కాజేస్తున్నారన్న నెపంతో దాన్ని కూడా ఎత్తేశారు.

భయం ఎలా ఉంటుందో జనసేన చూపిస్తుంది

వైసీపీ నాయకుల సిద్ధాంతం ఒక్కటే. వారి దగ్గర తప్ప ఎవరి దగ్గర డబ్బు ఉండకూడదు. అందరూ వారి దగ్గరకు వచ్చి దేహీ అనాలి. ఎంత పెద్దవాళ్లయినా మీరే సాయం చేయాలి సార్ అంటే అప్పుడు వాళ్ల ఈగో శాటిన్ పై అవుతుంది. ఇదేమైనా రాజరికామా? ప్రజాస్వామ్యమా? నేను చావడానికైనా సిద్ధమే గానీ, తలవంచేందుకు మాత్రం సిద్ధంగా లేను. మీకే ఇంత తెగింపు ఉంటే స్వాతంత్ర్య సమరయోదుల స్ఫూర్తిని నింపుకున్న మాకంత ఉండాలి. వైసీపీ నాయకులకు భయం లేకుండా పోయింది. భయం ఎలా ఉంటుందో జనసేన చూపిస్తుంది. ప్రజల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నాను. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ జీఓ 217ను తీసుకొచ్చారు. వైసీపీ నాయకులు ఇప్పటికీ మించి పోయింది లేదు. సమయం తీసుకోండి. పేద మత్స్యకారులకు న్యాయం చేయండి.

మీరు హింసిస్తే ఏ స్థాయికైనా తెగిస్తాం

వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గోతుల మయం చేసింది. రాజమండ్రి నుంచి వస్తున్నప్పుడు దారిపొడువునా గోతులే దర్శనమిద్చాయి. రోడ్లపై ప్రయాణిస్తున్నప్పుడు మాయబజార్ సినిమాలో లాహిరి లాహిరి పాట గుర్తొచ్చింది. మా పార్టీ తరపున పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన వాళ్ల ఇళ్లు కూల్చేసి, జనపైనికులను బెదిరించి, భయపెట్టి కేసులు పెట్టాలని చూస్తే... వైసీపీకి నేను చెప్పేది ఒక్కటి మీరు బెదిరిస్తే బెదిరిపోయే వాళ్లు ఎవరు లేరు ఇక్కడ. బెదిరిస్తాం, భయపెడతాం వంటి పిచ్చి పిచ్చి వేషాలు మానుకోండి. సంయమనం పాటిస్తున్నామంటే అది మా బలం బలహీనత కాదు. ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఎలా పడితే అలా మాటడను. అక్రమంగా కేసులు బనాయించి, ఇదే పనిగా హింసిస్తే మాత్రం ఏ స్థాయికైనా తెగించి నిలబడతాం.

నిలబెట్టుకోలేని హామీలు ఎందుకు చేశారు.

2021 అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం నాడు వర్చ్యువల్ విధానంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మేజర్ ఫిషింగ్ హారర్లు, జెట్టీలు నిర్మించడానికి శంకుస్థాపన చేశారు. ఇప్పటి వరకు నామమాత్రంగానే పనులు జరిగాయి. నిలబెట్టుకోలేని హామీలు ఎందుకు ఇచ్చి జనాలను మోసం చేస్తారు. గంగవరం పోర్టు దగ్గర జెట్టి నిర్మిస్తామని అక్కడ మత్స్యకారులను నిరాశ్రయులను చేశారు.

పేద మత్స్యకారుల కోసం చెరువులు వదిలేయండి.

"ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరచి లక్షలాది మత్స్యకారుల ఉపాధిని ప్రమాదంలోకి నెట్టి జీఓ నెంటర్ 217ను వెంటనే ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో దానిని రద్దు చేస్తాం. అలాగే చెరువులపై పెట్టుబడులు పెట్టాలని చూస్తున్న కోటీశ్వరులకు ఒకటే చెబుతున్నాం. పేద మత్స్యకారులకు చెరువులు వదిలేయండి. కాదని ఈ రోజు పెట్టుబడి పెడితే మాత్రం 2024లో మా ప్రభుత్వం వచ్చాక మీ పెట్టుబడులు నష్టపోతారు. అలాగే జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల కోసం ప్రత్యేక మ్యానిఫెస్టోని తీసుకొస్తాం. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం. మత్స్యకార యువతను సిమ్మింగ్ లో అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర భవిష్యత్ ఎలా ఉండాలి? క్షేత్రస్థాయిలో సమస్యలపై ఎలా యుద్ధం చేయాలి? వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఎలా సిద్ధం కావాలన్న దానిపై మార్చి 14 పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు మాట్లాడుకుందాం.. రాష్ట్ర భవిష్యత్ ఎలా ఉండాలి... ఎలా ఉండబోతుంది... ఎలా యుద్ధం చేయాలి లాంటివి చర్చిద్దాం" అన్నారు. 'ఈ వేదిక నుంచి ఉభయ గోదావరి జిల్లాల్లో మత్స్యకార అభ్యున్నతి యాత్ర జరిగిన విధానాన్ని, ఈ యాత్రలో పార్టీ దృష్టికి వచ్చిన సమస్యలను పశ్చిమ గోదావరి జిల్లా అధ్యకులు కొటికలపూడి గోవిందరావు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల 'దుర్లేష వివరించారు. మత్స్యకార గ్రామాల్లో కనీస వసతులు కూడా ఉండటం లేదని, మహిళలు తీవ్ర అవేదన చెందుతున్నారని తెలిపారు. నరసాపురం ప్రాంతానికి చెందిన మత్స్యకారులు పవన్ కల్యాణ్‌కి సంప్రదాయరీతిలో వల, మత్స్యకారుల టోపి, చేప అందించారు.

పోలీసులకు కృతజ్ఞతలు

నరసాపురంలో నిర్వహించిన మత్స్యకార అభ్యున్నతి సభకు పోలీసు శాఖ తమ వంతు సహకారం అందించడం సంతోషాన్ని కలిగించింది. పోలీసు అధికారులకు, యంత్రాంగానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. సభ కార్యక్రమాలను కవరేజ్ చేసి, సభ ఉద్దేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళిన మీడియాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాదపు అంచుల్లో బొండగుడా పాఠశాల

చూసి అధికారులుపై తీవ్ర ఆగ్రహం వ్యక్త ం చేశారు. పిల్లలు కూర్చొని చదువుకోవడానికి సరైన స్థలం కూడా లేదు. ప్రమాదపు అంచుల్లో పిల్లలు తరగతులు నిర్వహించడం సరికాదన్నారు. పిల్లలు కిందకి పడితే చాలా ప్రమాదం జరుగుతుందని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అధికారులుపై మండిప డ్డారు. పైగా వర్షాకాలం వస్తే పూర్తిగా సెలవులు ప్రకటించి పిల్లలను ఇంటికే పరిమితం చేస్తారన్నారు. ఐటీడీఏ పీఓ స్పందించి వెంటనే నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని జనసేనపార్టీ నాయకులు ఈ సందర్భముగా అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం

ప్రజల కోసం పనిచేయాలి

ఇబ్బంది చేస్తుంది. ఇలా చేయడం తగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేని పక్షంలో రాబోయే కాలంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, ప్రజలు కచ్చితంగా ప్రభుత్వం మీద తిరుగుబాటు చేయడం ఖాయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సినిమావాళ్ల మీద కాకుండా పరిపాలన మీద దృష్టి సారించి ప్రజల శ్రేయస్సుకు పని చేస్తే బాగుంటుందన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విజయవాడ 47వ డివిజన్ అధ్యక్షుడు గౌరీ శంకర్

విజయవాడ, (జనస్వరం) : జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజయవాడ 47వ డివిజన్ అధ్యక్షుడు గౌరీ శంకర్ అన్నారు. మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. క్రియాశీలక సభ్యత్వం పార్టీకి ఆర్థికపరమైన అప్పటికి కార్యకర్త శ్రేయస్సే ముఖ్యమని పవన్ భావించి క్రియాశీలక సభ్యత్వం ప్రమాద బీమా పాలసీని జత చేశారన్నారు. రూ.500 కంపెనీకి ఇచ్చినట్లయితే దానికి పార్టీ మరి కొంత నగదు జమ చెల్లిస్తుందన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి సంవత్సరంలోపు ఏదైనా ప్రమాదం జరిగితే భీమా పరంగా భరోసా ఉంటుందని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.ఐదు లక్షలు, ఆస్పత్రి పాలైతే 50వేల

రూపాయల బీమా కంపెనీ చెల్లిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు జనసైనికులు వీర మహిళలు క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

ప్రారంభమైన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం

కైకలూరు, (జనస్వరం) : కృష్ణా జిల్లా కైకలూరు నియోజకవర్గంలో క్రియాశీలక కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ బలోపేతం కోసం, కార్యకర్తలకు అండగా ఉండడం కోసం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి కూడా పార్టీ ద్వారా ఇన్సూరెన్స్ వర్తించేట్లుగా రూపొందించారు. ఏదైనా ప్రమాద సమయంలో జనసేన పార్టీ కార్యకర్తలకు ఏదైనా ప్రమాదం జరిగితే, ఆ ప్రమాదం జరిగిన 24 గంటలలోపు మన పార్టీకి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ కి కానీ నియోజకవర్గ నాయకులు గానీ సమాచారం అందించిన వెంటనే మెడికల్ ఖర్చుల నిమిత్తం సుమారుగా 50,000 వేల రూపాయలు కానీ, ఏదైనా అనుకోని సందర్భంలో దుర్ఘటన జరిగి ఆ కుటుంబంలో విషాదం జరిగితే పార్టీ ద్వారా క్రియాశీలక సభ్యత్వం కార్యకర్తగా కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చే విధంగా సభ్యత్వ కార్యక్రమాన్ని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారు. కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా ఉండాలని పెద్ద మనసుతో ఆయన ప్రతి ఒక్క కార్యకర్తకు ఆయన సొంత డబ్బులు వెచ్చించి ఇన్సూరెన్స్ చేయించారు. జనసేన పార్టీలో ఉండే ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు అందరూ కూడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కైకలూరు నియోజకవర్గంలో అతిపెద్ద సంఖ్యలో కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయాలని జనసేన పార్టీ కార్యకర్తలు అందరికి కూడా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ సభ్యత్వం ఎలా పొందాలని, కొంతమంది కార్యకర్తలకు కొన్ని సందేహాలు ఉన్నాయి. దీనికి పార్టీ నాలుగు మండలాల్లో ఈ సభ్యత్వం సంబంధించినటువంటి క్రియాశీలక సభ్యత్వం వలంటీర్లు నియమించారు. అదే విధంగా నియోజకవర్గ ముఖ్య నాయకులతో పాటు మండల అధ్యక్షులు పర్యవేక్షణలో జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని దీన్ని విజయవంతం చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

మండపేటను రాజమహేంద్రవరంలోనే

విలీనం చేయాలి

దాలిపర్తి శ్రీనివాసు

రాజమండ్రి (జనస్వరం) : మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం జిల్లాలోనే విలీనం చేయాలని రాయవరం మండలం జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో రాయవరం మండల కార్యాలయం ఎదురుగా నిరాహార దీక్షలు చేపట్టారు. జనసేన పార్టీ తూర్పు గోదవరి జిల్లా సంయుక్త కార్యదర్శి దాలిపర్తి శ్రీనివాసు దీక్ష శిబిరాన్ని సందర్శించి పూర్తి మద్దతుగా ఉంటామని స్పష్టం చేశారు. చెల్లూరు జనసేన పార్టీ తరుపున వల్లూరి సత్య ప్రసాద్, గొల్లపల్లి వెంకటరమణ, తలాటం వెంకటేష్ తదితరులు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలియజేశారు.

మృతుని కుటుంబ సభ్యునికి ఆర్ధిక సాయం

చంద్రగిరి, (జనస్వరం) : రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు పంచాయతీలో వెంకటేష్ అనే ఆటో డ్రైవర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు. వెంకటేష్ భార్య దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు జనసేనపార్టీ తరపున చంద్రగిరి నియోజకవర్గ నాయకులు దేవర మనోహర్ వాళ్ళని పరామర్శించారు. మండల అధ్యక్షులు సంజీవి హరి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని వెంకటేష్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర సెక్రటరీ సుభాషిని, పాకాల మండల అధ్యక్షులు గురునాథ్ తలారి, తిరుచానూరు మండల అధ్యక్షులు వెంకట్ రాయల్, చంద్రగిరి మండల అధ్యక్షులు కిషోర్, ఆశ, కిరణ్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు

పాలకొండ, (జనస్వరం) : అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా వీరఘట్టం మండలం నడుకూరు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో సరస్వతి దేవి విగ్రహం, తెలుగు తల్లి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మత్స పుండరికం మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మన నది – మన నుడిలో భాగంగా అంతరించిపోతున్నయని, వాటిని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మాతృభాషతోనే విజ్ఞానాభివృద్ధి జరుగుతుంది. మన సాంస్కృతి, ఆచారం, కుటుంబ పద్ధతులు అన్ని మాతృభాషలోనే అర్ధం చేసుకోగలమన్నారు. పరాయి భాష మోజులో పడి మాతృభాషను చిన్నచూపు చూడకూడదు. మన మాతృభాషను ప్రతి ఒక్కరు రక్షించుకోవాలని జనసేన పార్టీ మండల నాయకులు మత్స పుండరీకం అన్నారు. అంతకుముందు విద్యార్థులకు మననుడి – మన బడి, మన మాతృభాష – తెలుగు భాష అంశాలపై 6, 7, 8, 9, తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డిబేట్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పోటీలో పాల్గొన్న విద్యార్థులకు కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంటు మురళి, సాధు విశ్వేశ్వరరావు, కర్ణేన పవన్ సాయి, వావిలపల్లి నాగభూషణం, దత్తి గోపాలకృష్ణ, వావిలపల్లి విస్సు, వాన కైలాష్, వాన మహేష్, కలిపిల్లి సింహాచలం, రౌతు గోవింద, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొర్రిగూడ గ్రామంలో రోడ్డు సదుపాయం కల్పించాలి

జనసేన నాయకులు మాదాల శ్రీరాములు

అరకు, (జనస్వరం) : వేలి మండలం ఇరగాయి పంచాయితీ పరిధిలో మారుమూల గ్రామం మొర్రిగూడ రోడ్డు అస్తవ్యస్తంగా మారిందని జనసేన నాయకులు మాదాసు శ్రీరాము అన్నారు. లోతేరు నుండి మొర్రిగూడ గ్రామంలో వెళ్లాలంటే నరకం చూడాల్సి వస్తోందన్నారు. లోతేరు మీదుగా వయా తాంగులబెడ్డ, చందూర్ పొద వరకు రోడ్డు వేస్తే ప్రజలకు అన్నివిధాల రాకపోకలకు వాహనాల మీద ఆయా గ్రామాలకు వెళ్లే వారికి బాగుంటుందని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా మాదాల శ్రీరాములు మాట్లాడుతూ 20 ఏళ్ళ కిందట వేసిన మట్టిరోడ్డు హుదూద్ తుపాన్‌కి మొత్తం కొట్టుకుపోయిందని లోతేరు నుండి 7 కిలో మీటర్ల రోడ్డు మనుషులు నడవడానికి కూడా రోడ్డు సరిగ్గా లేకుండా రాళ్లు తేలిపోయిందన్నారు. అడుగుకో గుంత గానికో గొయ్యి అన్నట్టు మొర్రిగూడ రోడ్డు అస్తవ్యస్తంగా మారిపోయిందన్నారు. ఎన్నో సార్లు నాయకులకు అధికా రులకు ఫిర్యాదు చేసిన ప్రజాప్రతి నిధులు పట్టించు కోవడంలేద న్నారు. ప్రతి ఎన్నికలకు మాత్రమే ప్రజాప్రతినిధులు వస్తారు హామిలిస్తారన్నారు. రోడ్లు వేస్తామన్నారు. రోడ్లు వేయడం మానేశారు. ప్రజల ఇబ్బందులు ప్రజా ప్రతినిధులకు తెలియదా అని ఆగ్రహించారు. ఈ కార్యక్రమంలో అల్లంగి రామకృష్ణ, బిమిడి మత్యరాజు, గ్రామస్తులు మహిళలు పాల్గొని నిరసన తెలియజేశారు.

పాలకొండ నియోజకవర్గ గ్రామాల్లో

జనసేన నాయకుల పర్యటన

పాలకొండ, (జనస్వరం) : శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గం సీతంపేట మండలం కుశిమి, శంబం, మల్లి, ఇసకగెడ్డ, దారిమల్లి గ్రామాల్లో జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు పర్యటించారు. గ్రామ స్థానికులతో సత్తిబాబు మాట్లాడుతూ జనసేనపార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లే దిశగా జనసైనికులు పనిచేయాలని తెలియజేసారు. అలాగే గ్రామంలో ఉండే త్రాగునీటి బావిని పరిశీలించి, బావి మరమత్తుల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి జనసేనలోకి చేరికలు

పలమనేరు, (జనస్వరం) : చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం, వి కోట మండలంలో జిల్లా కార్యదర్శి పసుపులేటి దిలీప్, మండల ఇంఛార్జి బాబు అధ్వర్యంలో పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీకి చెందిన యువకులు జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి చేరారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మిథున్, విజయ్, హరీష్, సుధ, ప్రవీణ్, కళ్యాణ్, సబరిష్, సుబ్రమణ్యం, నాయకులు పాల్గొన్నారు.

మడకశిర నియోజకవర్గంలో

జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం

మడకశిర, (జనస్వరం) : మడకశిర నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బెంగళూరులో ఉన్న జనసైనికులు పార్టీ బలోపేతం దిశగా అహర్నిశలు కష్టపడి ప్రతి కార్యకర్తను గుర్తించే బాధ్యత అందరిపైనా ఉందని జనసేనపార్టీ నాయకులు అన్నారు. అలాగే పార్టీ కార్యాచరణ ఎలా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మడకశిర మండలం అధ్యక్షుడు శివాజీ, రంగనాథ్, అవినాష్, హనుమంతు, శివ, నరేష్, మంజునాథ, పవన్ కళ్యాణ్, మోహన్, నాగరాజు, గౌడ పాల్గొన్నారు.

రెండో విడత క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ప్రారంభం

జనసేన ఎమ్మిగనూరు నియోజక
పవర్ కోసం కాదు...ప్రశ్నించడం కోసం!!
జనసేన

ఎమ్మిగనూరు, (జనస్వరం) : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నియోజకవర్గ ఇంచార్జ్ రేఖ గౌడ్ ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చేనేత రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్ కరణం రవి మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ తన కార్యకర్తలకు ఇవ్వలేని భరోసా ఇచ్చిన ఏకైక పార్టీ జనసేన అని అన్నారు. అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇలాంటి సువర్ణ అవకాశాన్ని ఇవ్వడం ద్వారా ప్రతి అభిమాని, కార్యకర్త సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకుపోయి 2024లో పార్టీ గెలుపుకి ప్రతి ఒక్క జనసేన నాయకులు, జనసైనికులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, కాశీం, మునిస్వామి, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలిపే హక్కును హరిస్తున్న వైసీపీ ప్రభుత్వం : దారం అనిత

PRESS
PRESS CLUB
MA NAP

మదనపల్లి (జనస్వరం) : మదనపల్లి జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో మదనపల్లి జిల్లా కోసం 5 వేల మంది విద్యార్థులతో తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని బలవంతంగా అధికార దుర్వినియోగంతో అడ్డుకోవడాన్ని జనసేన పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. విద్యార్థులకు యాజమాన్యానికి నోటీసులిచ్చి మీరు నిరసన కార్యక్రమాలు పాల్గొంటే మీ మీద చర్యలు తీసుకుంటామని నోటీసులు పంపించి భయభ్రాంతులకు గురిచేయడం అధికారులకు తగని పని ఆమె ఆరోపించారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే దయచేసి అధికారులు కూడా సహృదయంతో అర్థం చేసుకొని మదనపల్లి ప్రాంత ప్రజల మనోభావాలను గుర్తించాలని లేదంటే చరిత్రహీనులు అవుతారన్నారు.

పాపకు జనసేన నాయకులు ఆర్థిక సాయం

కళ్యాణదుర్గం (జనస్వరం) : మండలంలోని బోయలపల్లి గ్రామంలో చిన్న పాపకు అనారోగ్య సమస్య వల్ల హాస్పిటల్ లో ఉండి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తల్లిదండ్రులకు శెట్టూరు మండలం మాకోడికి గ్రామం జనసేన నాయకుడు గురు స్వామి మానవతా దృక్పథంతో చిన్నారికి 5000 రూపాయలు వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేశారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సమాజంపై ప్రేమతో కష్టాల్లో ఉన్న వాళ్లకి అండగా నిలబడాలనే పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఎంతోకొంత మన వంతు బాధ్యతగా సహాయం చేసినట్లు జనసేన నాయకుడు గురుస్వామి తెలియజేశారు. గురుస్వామిని అభినందనలు తెలియజేసిన జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసయ్య, సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ షేక్ మొహిద్దీన్, సెట్టూరు మండలం కన్వీనర్ లేపాక్షి ఈరన్న, రామలింగ, ప్రేమ్ కుమార్, మురళి మొదలైన జనసేన కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

పాలకొండను రెవెన్యూ డివిజన్ చేయాలి

గర్భాన సత్తిబాబు

పాలకొండ బంద్ ను జయప్రదం చేయా
పాలకొండ జిల్లా సాధన సమితి
లేదా శ్రీకాకుళం లోనే కొనసాగించాలి
రిలే నిరాహార దీక్షలు

శ్రీకాకుళం (జనస్వరం) : పాలకొండలో 3వ రోజు ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలో జనసేన పార్టీ పాలకొండ నియోజకవర్గ నాయకులు గర్భాన సత్తిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొండ రెవెన్యూ డివిజన్‌ను జిల్లా చేయాలని లేనియెడల శ్రీకాకుళం జిల్లాలోనే కొనసాగించాలన్నారు. లేదంటే పాలకొండ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జనసేనపార్టీ మద్దతుగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

విగ్రహాన్ని తొలగిస్తే ఉపేక్షించేది లేదు

- రోడ్డు నిర్మాణం పేరుతో తమ్మిన పోతరాజు విగ్రహాన్ని తొలగిస్తే సహించం
- కార్మిక పక్షపాతి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తమ్మిన పోతరాజుని ప్రతి ఒక్కరూ గౌరవిస్తారు
- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్

విజయవాడ, (జనస్వరం) : శ్రీనివాస్ మహల్ సెంటర్ వద్దనున్న తమ్మిన పోతరాజు విగ్రహాన్ని రోడ్ వైండింగ్‌లో తొలగించరాదని విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో విగ్రహానికి జనసేన నాయకులు పూలమాల వేసి నివాళులర్పించి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు స్టాలిన్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పేరుతో తమ్మిన పోతరాజు విగ్రహాన్ని తొలగించే కార్యక్రమం చేపడితే ఉపేక్షించేది లేదని, పోతరాజు కార్మిక పక్షపాతని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతని, తమ్మిన వారని ప్రతి ఒక్కరూ గౌరవిస్తారని, అటువంటి వ్యక్తి విగ్రహాన్ని రోడ్డు నిర్మాణ భాగంలో అధికార పార్టీ వారు తొలగించాలనుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ గతంలో అభివృద్ధి పేరుతో ప్రకాశం బ్యారేజ్ వద్ద తొలగించిన పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం, వాగు సెంటర్ లో మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహ పున ప్రతిష్ట నేటి వరకు జరగలేదని, అదేవిధంగా దేవతామూర్తుల విగ్రహాలను కూడా తొలగించారని, ఇంతవరకూ పునఃప్రతిష్ట చేయలేకపోయినా అంశాలను పాతబస్తీ ప్రజలు మర్చిపోలేదన్నారు. ఇప్పుడు తమ్మిన పోతురాజు విగ్రహాన్ని తొలగిస్తానంటే ఉపేక్షించబోమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మైలవరపు కొండలరావు, పాలడి మోహన్ రావు, విజయవాడ నగర కమిటీ సభ్యులు వేవినేని నాగరాజు, మోబీనా, కొర్ర గంజి వెంకట రమణ, శనివారపు శివ, డివిజన్ అధ్యక్షులు పొట్నూరు శ్రీనివాస రావు, బొమ్ము రాంబాబు, నల్లబిల్లి కనకారావు, శిగినంశెట్టి రాము, అమ్మవారి ధార్మిక మండలి సభ్యులు కూర్మా రావు, పోలిశెట్టి శివ, కాపు వడ్డే, రామానాయుడు, రామీ శెట్టి మురళి తరులు పాల్గొన్నారు

మద్దికెరలో జనసేనపార్టీలోకి భారీగా చేరికలు

మద్దికెర (జనస్వరం) : మండలంలో, అశోక్ అధ్యక్షతన జనసేన పార్టీలోకి కండువా కప్పి, పార్టీలోకి చేర్చుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు. జనసేన నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ ఇంత మంది యువత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద నమ్మకంతో జనసేన పార్టీ సిద్ధాంతాలకుకు ఆకర్షితులైన యువకులు జనసేన పార్టీలో చేరడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. మద్దికేర మండలంలో గత జడ్పిటిసి అభ్యర్థిగా మారు గుండు జయరాముడు పోటీ చేశారని, అదేవిధంగా మద్దికేర టౌన్ లో 4 ఎంపీటీసీలగాను నాలుగు ఎంపిటిసి అభ్యర్థులుగా పోటీచేసిన గద్దల అజయ్, చిరంజీవి, తిమ్మప్ప, కంబగిరి నాలుగు ఎంపీటీసీగా పోటీ చేశారు. కానీ ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎవరికి భయపడకుండా కరడుగట్టిన జనసైనికులు ప్రజాక్షేత్రంలో పోటీ చేసి ఓడారు వీరు ఐదుగురు జనసేన పార్టీకి పంచపాండవుల గా నిలబడి జనసేన సత్తా చాటారు, అదేవిధంగా మద్దికేర టౌన్ లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన గద్దల పుల్లమ్మ గద్దల రాజు బలంగా నిలబడి పార్టీకి వెన్నెముకగా నిలిచారన్నారు. ప్రజాక్షేత్రంలో వీళ్ళందరూ ఓడినా జనసేన పార్టీకి బలం ఉందని నిరూపించారు. పవన్ కళ్యాణ్ మేము ఎప్పుడూ మీకు కష్టమొచ్చినా అండదండగా మేము ఉంటామని మీరందరూ ఎవరికి భయపడకుండా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మీరందరూ మంచి నాయకులుగా ఎదగాలని కోరారు. కులాలకు సంబంధం లేకుండా మనమందరం కలిసికట్టుగా పని చేద్దాం 2024 జనసేన పార్టీ జెండా పత్తికొండ నియోజకవర్గంలో ఎగుర వేద్దామన్నారు. ఈరోజు నుంచి మద్దికేర మండలంలో జనసేన పార్టీని ఇంకా బలంగా ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. పార్టీలోకి జాయిన్ అయిన యువకులు నరేష్, ప్రభాకర్, ఆర్ శంకర్, నాగేష్, వీరేశ్, మనోజ్, రాఘవ, శివ, ఆలం భాష, సుబ్బన్న, అన్వేష్, శ్రీకాంత్, శివ, తరుణ్, మహేష్, అరుణ్ కుమార్, ప్రవీణ్, వీరేశ్, తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ నియోజకవర్గం
మద్దికెర గ్రామం, మం

కార్యకర్తల శ్రేయస్సు కొరకే క్రియాశీలక సభ్యత్వం

జనసేన నాయకులు వాసగిరి మణికంఠ

గుంతకల్ (జనస్వరం) : నిస్వార్థ జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వం అందజేయడంలో భాగంగా గుంతకల్ పట్టణం జనసైనికుడు పవర్ శేఖర్ షాప్ నందు సభ్యత్వ నమోదు లింక్ తీసుకున్న వలంటీర్లకు జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ అవగాహన కల్పిస్తూ అలాగే జనసైనికుడు ఆటో రామకృష్ణకి క్రియాశీలక సభ్యత్వానికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ సినిమా వినోదం కోసం, రాజకీయాలు మన బాధ్యత అని భావించి జనసేనపార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయిలో, మండలపరిధిలో, పట్టణ పరిధిలో కష్టపడుతున్న ప్రతి ఒక్క జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు భద్రత, భరోసా కోసం జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని పవన్ కళ్యాణ్ ముందుకు తెచ్చారన్నారు. జనసేనను మనస్ఫూర్తిగా అభిమానించే వ్యక్తిని సమాజం మంచి కోరే వ్యక్తిగా జనసేన భావిస్తుంది, జనసైనికుడు సమాజం భాద్యత తీసుకుంటే, అతని కుటుంబం భాద్యత పార్టీ తీసుకోవాలని అలాగే జనసైనికుడు పార్టీకి అండగా ఉంటే అతని భావి తరాలకు నేను అండగా ఉంటాను అని చెప్పే జనసేనాని ఆలోచనా విధానమే ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం అని పేర్కొన్నారు. ప్రతి జనసైనికుడు ఈ అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకొని సమాజానికి, కుటుంబానికి భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంతకల్ మండల అధ్యక్షుడు కురువ పురు షోత్తం, 13 వార్డు ఇంచార్జ్ బండి శేఖర్, రాష్ట్ర సాయి ధరంతేజ్ యువత అధ్యక్షులు పవర్ శేఖర్, కసాపురం సుబ్బయ్య, ఎస్ కృష్ణ, పాండు కుమార్, మంజునాథ్, సూర్యనారాయణ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Sri Sai
Beauty

ఇంటింటికి జనసేన మాటలు

జనసేన నాయకులు సాయి బాబా

అరకు (జనస్వరం) : ఇంటింటికి జనసేన మాటలు తీసుకెళ్ళు భాగంగా జనసేన నాయకులు సాయి బాబా, దురియా. అల్లంగి, రామకృష్ణ ఆధ్వర్యంలో అరకు వేలి మండలం మాడాగాడా పంచాయితీ హెడ్క్వార్టర్ కుమ్మర వీధిలో పర్యటించారు. గ్రామస్తులతో సమావేశమై సమస్యల పట్ల చర్చించారు. వారు మాట్లాడుతూ నేటికి ఏ ప్రభుత్వం కూడా వారిని గిరిజనులుగా గుర్తించి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా గిరిజన ఆచారాలు, సాంప్రదాయాలకు, అనుగుణంగా జీవిస్తున్న మాకు ఇంతవరకు గిరిజనులుగా గుర్తించి న్యాయం చేయక పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నట్లు జనసేన దృష్టికి తీసుకొచ్చారు. గెజిట్ 23లో వారికి నాయక్‌గా ఉన్నప్పటికీ కూడా ప్రభుత్వాలు వారికి గిరిజనులుగా గుర్తించకపోవడంతో విద్యాపరంగా, వైద్యపరంగా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలుకి అందని ద్రాక్ష వల్లే తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు జనసేన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ జనసేన రామకృష్ణ మాట్లాడుతూ ఈ సమస్యలను అధినేత జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని వారిని సూచించారు. ప్రభుత్వం ఇప్పటికైనా వీరి సమస్యలను స్పందిస్తూ గిరిజనులను గుర్తించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రారంభం

కిరణ్ బొాయిదాపు

మాడుగుల (జనస్వరం) : జనసైనికుల శ్రేయస్సు కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా ప్రారంభించారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలో చీడికాడ జనసేన పార్టీ కార్యాలయంలో ప్రారంభమైనది. జనసేన నాయకులు బొాయిదాపు కిరణ్ ప్రారంభించి రాయపురెడ్డి కృష్ణతో మొదటి సభ్యత్వం నమోదు చేయించారు. ఈ సందర్భంగా బోయిదాపు కిరణ్ మాట్లాడుతూ జనసేన పార్టీకోసం అహర్నిశలు కష్టపడుతున్న కార్యకర్తలకు భరోసాగా, ప్రమాద భీమా కల్పించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా క్రియాశీల సభ్యత్వం ఏర్పాటు చేశారు. ఈ సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు రూ.5లక్షల భీమా, పదివేల నుండి యాభై వేల రూపాయల వరకూ తక్షణ ప్రమాద సహాయం ఉంటుందని తెలిపారు. దేశంలో ఏ పార్టీ చెయ్యలేనటువంటి ఇంత గొప్ప భీమా సౌకర్యం కల్పిస్తున్న పవన్ కళ్యాణ్‌కి జీవితాంతం రుణపడి ఉంటామని, జనసేన అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు మండలాల జనసైనికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, క్రియాశీల సభ్యత్వం వలంటీర్లు పాల్గొన్నారు.

వీఆర్ఏల పోరాటానికి జనసేన పార్టీ సంఘీభావం

కనీస వేతనం పెంచాలని, డిఏ ఉపసంహారణ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని పోరాటం చేస్తున్న చీడికాడ వీఆర్ఏల పోరాటానికి మద్దతుగా బొాయిదాపు కిరణ్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు సంఘీభావం ప్రకటించారు. వారు మాట్లాడుతూ మాట తప్పను - మడమ తిప్పను అని అధికారంలోకి వచ్చిన జగన్ ఇప్పుడు అన్ని వర్గాలకు వెన్ను చూపించి నయవంచనకి గురిచేస్తున్నారని తెలిపారు. వీఆర్ఏలు డిమాండ్లు న్యాయమైనవి పరిష్కరించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందని తెలిపారు. జివి మూర్తి, యాళ్ళ ప్రసాద్, గట్టా రామారావు, ముర్రు ఈశ్వర్, హరి బాలకృష్ణ, పైడా మధు, నానాజీ, మజ్జి కృష్ణ, భాను, సురేష్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యత్వం - భద్రమైన భవితవ్యం

గుంతకల్లు జనసేనపార్టీ నాయకులు

గుంతకల్లు, (జనస్వరం) : నియోజకవర్గంలో జనసేన పార్టీ కోసం పని చేసే ప్రతి జనసైనికుడు క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవాలని స్థానిక నాయకులు తెలిపారు. అలాగే పార్టీ బలోపేతం దిశగా అడుగులు అడుగులు వేయాలనే ఉద్దేశంతో భీమ్లా నాయక్ చిత్రం ప్రదర్శించబడుతున్న చైతన్య థియేటర్ దగ్గర అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ సహకారంతో క్రియాశీలక సభ్యత్వం గోడ పత్రికలు, కరపత్రాలును జనసేన నాయకులు పంచారు. ప్రతి ఒక్క అభిమానికి, జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షులు పవర్ శేఖర్, గుంతకల్ జనసేన మండల అధ్యక్షుడు కురువ పురుషోత్తం, 13 వార్డ్ ఇంచార్జ్ బండి శేఖర్, పూల ఎర్రిస్వామి, పాండు కుమార్, ఎస్ కృష్ణ, రమేష్ రాజ్, సూర్యనారాయణ, తిమ్మాపురం శివ, దాదా తదితరులు పాల్గొన్నారు.



సోలార్ మరమ్మతులు చేపట్టి

గిరిజనులకు మంచినీరు కల్పించాలి

జనసేన నాయకులు సాయిబాబా

అరకు, (జనస్వరం) : అనంతగిరి మండలం కొండిబ పంచాయతీ పరిధిలో గల కొత్తవలస గ్రామంలో ఇంటింటికి జనసేన మాటలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జనసేన పార్టీ నాయకులు సాయిబాబా, దురియా. గేమ్మిలి, సన్యాసిరావు. రామ్ చందర్ తదితరుల ఆధ్వర్యంలో ఆయా గ్రామంలో పర్యటించారు. ముందుగా ఆ గ్రామస్తులతో సమావేశమై, సమస్యల పట్ల చర్చించారు. గ్రామాల్లో సోలార్ మరమ్మతులు ఉన్నప్పటికీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవటం లేదని జనసేన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జనసేన నాయకులు సాయిబాబా. సన్యాసి రావు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందిస్తూ సోలార్ మరమ్మతులు చేపట్టి గిరిజనులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం జనసేన మాటలు, సిద్ధాంతాలు క్లుప్తంగా గిరిజనులకు వివరించారు. అనంతరం మరమ్మతులో ఉన్న సోలార్‌ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాపట్ల జనసేనపార్టీ ఆధ్వర్యంలో దివ్యాంగులు రౌండ్ టేబుల్ సమావేశం

బాపట్ల, (జనస్వరం) : బాపట్ల నియోజకవర్గ జనసేనపార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో రాష్ట్రంలో దివ్యాంగుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న దివ్యాంగుల సమస్యలను పరిష్కరించలేదు. ఇంత వరకు దివ్యాంగులకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేదని, మార్చి ఏడో తారీఖు అసెంబ్లీ సమావేశంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అసెంబ్లీలో అమలుపరచాలన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల కొన్ని డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. జనసేన పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన శివ నారాయణ మాట్లాడుతూ దివ్యాంగుల 2016 హక్కుల చట్టాన్ని అసెంబ్లీలో అమలు చేయాలని సీఎం జగన్‌ని డిమాండ్ చేశారు. ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ దివ్యాంగులకు పెళ్లి కానుక ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ మార్చి ఏడో తారీఖు నాడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో దివ్యాంగుల కూడా ఉచిత కరెంటు జీవోని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కర్లపాలెం మండల దివ్యాంగుల అధ్యక్షుడు కంది వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలతో పాటు దివ్యాంగులు కూడా రాజకీయ రిజర్వేషన్ కల్పించాలన్నారు. కొక్కి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చదువుకున్న దివ్యాంగులు అందరకు ఉద్యోగాలు కల్పించాలని, ఉద్యోగాలు కల్పించిన ఎడల వ్యాపారం చేసుకుంటున్న దివ్యాంగులకు రూ.10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘాల నాయకుడు విమర్శకి మురళీకృష్ణ, దేవరెడ్డి శ్రీనివాసరావు, షేక్ సుభాని, కే. కోటేశ్వరరావు, తుంగ పాటి కృష్ణ, తాడిశెట్టి శ్రీనివాసరావు, కాగా రామారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జనసేనపార్టీ ఆధ్వర్యంలో

డ్రైనేజి ఏర్పాటు

నెల్లూరు (జనస్వరం) : సంగం మండలంలోని దువ్వూరు గ్రామం లో స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు పైగా అవుతుంటే కనీసం మౌలిక సదుపాయాలు డ్రైనేజ్ కాలువ, రోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం చేయలేని పని, ఆత్మకూరు జనసేన పార్టీ చేస్తుందని స్థానిక ప్రజలు అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సహకారంతో, దువ్వూరు జనసైనికుల ఆర్థిక సహాయంతో ఈ డ్రైనేజీ కాలవను నిర్మించారు. ఇందులో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు దాడి.భాను కిరణ్, ఆత్మకూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ తరఫున గెలుపొందిన వార్డ్ నెంబర్ ఆకులేటి సుధాకర్ శ్రమదానంలో పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

ఉరవకొండ, (జనస్వరం) : జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నటించినటువంటి భీమ్లా నాయక్ సినిమా విడుదల సందర్భంగా జనసేన నాయకులు అజయ్ ఆధ్వర్యంలో ఉరవకొండ నియోజకవర్గం జనసైనికులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉరవకొండ నియోజకవర్గం నడిబొడ్డున రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది రక్తదాతలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ సీఐ శేఖర్, ఎస్సై వెంకట స్వామి, ఎమ్మార్వోలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, అబ్దుల్, మల్లేష్ గౌడ్, తలారి గోపాల్, మణికంఠ, జాకీర్, తిలక్, మనోహర్, సురేష్, ప్రియతమ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కిట్స్ పంపిణీ

కర్నాటక (జనస్వరం) : అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘం తరుపున విడుదలైన భీమ్లా నాయక్ చిత్రం సందర్భంగా పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కర్నాటక పవన్ కళ్యాణ్ అభిమానులు మాట్లాడుతూ సిడ్లఘట్ట నియోజకవర్గం కమిటీ తరపు నుంచి పేద వాళ్లకు రేషన్ కిడ్స్ అందించడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ సినిమా వచ్చిందంటే మాకు పండుగలా ఉంటుందని, అయితే పేదవాళ్ళ ఇంట్లో కూడా పండుగ జరపాలని సరుకులు పంచామని తెలిపారు. ఈ సహాయానికి స్పందించిన అందరికీ సిడ్లఘట్ట కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.